COMMUNIST PARTY OF INDIA (MARXIST)

ANDHRA PRADESH COMMITTEE

H.No. 27-30-9, CPI(M) State Committee Office
Akulavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com


ప్రచురణార్థం/ప్రసారార్థం :

విజయవాడ,

**తేది : 16 మే, 2023.**

**రవాణా వాహనాలపై త్రైమాసిక పన్నును రాష్ట్ర ప్రభుత్వం ఉపసంహరించుకోవాలి**
**– సిపిఐ(ఎం) డిమాండ్**

రాష్ట్ర ప్రభుత్వం రవాణా వాహనాలపై విధించిన త్రైమాసిక పన్నును ఉపసంహరించాలని సిపిఐ(ఎం) రాష్ట్ర కమిటీ డిమాండ్ చేస్తున్నది. త్రైమాసిక పన్ను విధించిన ఫలితంగా రవాణా రంగం కుదేలవడంతోపాటు ధరలు పెరిగి ప్రజలపై అదనపు భారం పడుతోంది.

రాష్ట్ర ప్రభుత్వం ప్రజా, సరుకు రవాణా వాహనాలపై త్రైమాసిక పన్ను విధిస్తూ తీసుకున్న నిర్ణయం రవాణా రంగాన్ని మరింత సంక్షోభంలోకి నెడుతున్నది. కరోనా వలన ఈ రంగంపై ఆధారపడ్డవారు ఎంతోమంది ఉపాధిని కోల్పోయి, అప్పుల పాలయ్యారు. కోలుకోవడానికి తగిన సహాయం చేయాల్సిన రాష్ట్ర ప్రభుత్వం దేశంలో ఎక్కడా లేని విధంగా సెస్సులు, పన్నులు విధిస్తూ మరింత సంక్షోభంలోకి నెట్టేస్తున్నది. గ్రీన్ ట్యాక్స్‌ను పక్క రాష్ట్రాల్లో రు.200, 500 వసూలు చేస్తుంటే మన రాష్ట్రంలో దాన్ని కూడా శ్లాబుల వారీగా వేలల్లో వసూలు చేస్తున్నారు. లేబర్ సెస్సు అదనపు భారంగా మారింది. త్రైమాసిక పన్ను 30 శాతం విధించడంతో వాహన యజమానులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. రవాణా వాహనాలపై పన్నులు వేయడం వల్ల అది ప్రజల నిత్యావసరాల ధరలపైన నేరుగా ప్రభావం చూపుతుంది. అటు వాహన యజమానులకు, ఇటు ప్రజలకు నష్టదాయకమైన ఈ త్రైమాసిక పన్నును ఉపసంహరించాలని కోరుతున్నాము.

**(వి.శ్రీనివాసరావు)**
రాష్ట్ర కార్యదర్శి